క్లుప్తంగా

రేపు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

కూర్మన్నపాలెం: వడ్లపూడి విద్యుత్ సబ్‌స్టేషన్లోని 33/11 కేవీ మరియు 11కేవీ అపెరల్ పార్కు ఫీడర్‌లో బ్రేకర్ ఎరెక్షన్ పనులను చేపట్టనున్న దృష్ట్యా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ జోన్-2 ఈఈ బి.కె.నాయుడు తెలిపారు. ఈ కారణంగా వడ్లపూడి, గణేష్‌నగర్, ఈ-బ్లాక్ ఇండస్ట్రియల్ ఏరియా, సిద్ధార్థనగర్, ఆర్‌హెచ్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసున్నట్లు పేర్కొన్నారు.

రూ.1.30 కోట్లతో అభివృద్ధి పనులు



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

పెదగంట్యాడ: జీవీఎంసీ 65వ వార్డు బాపూజీ కాలనీలో రూ.1.30కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, సీసీ కల్వర్టుల నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రతీ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా నిధులు కేటాయిస్తూ, పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు, నాగిశెట్టి శ్రీను, మంగునాయుడు, ఎల్‌వీ రమణ, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దేవాలయానికి రూ.2 లక్షల విరాళం



దాతలు వెంకటరమణ, భాగ్యలక్ష్మి దంపతులు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంకు చెందిన విశ్రాంత ఉద్యోగి వి.వెంకటరమణ, భాగ్యలక్ష్మి దంపతులు షీలానగర్‌లోని స్వామి అయ్యప్ప దేవాలయానికి రూ.2 లక్షలు విరాళం అందజేశారు. విరాళాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందించిన దాతలు, ఆలయ అభివృద్ధికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎస్.ఎ.నాయుడు, కార్యదర్శి పి.వి.శేషగిరిరావు, కమిటీ మెంబర్ శీలంశెట్టి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

98 మందికి కళ్లద్దాల పంపిణీ



రోగికి కళ్లద్దాలు పెడుతున్న గంగవరం పోర్టు యాజమాన్య ప్రతినిధులు

పెదగంట్యాడ: అదానీ గంగవరం పోర్టు, అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అదానీ ఫౌండేషన్ సీఎస్సార్ మేనేజర్ రమేష్ బాబు తెలిపారు. గంగవరం గ్రామంలో గత నెల 16న నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో కళ్లద్దాలు అవసరమైన 98 మందిని గుర్తించారు. వారికి బుధవారం గంగవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో అచ్యుతరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పారాయణం

అగనంపూడి: స్థానిక షిర్డీ సాయిబాబా మందిరంలో కార్తీక మాసం సందర్భంగా నెల రోజుల పాటు చేపట్టిన విష్ణు సహస్రనామ పారాయణం ముగిసింది. ఈ సందర్భంగా పారాయణం చేసిన 40 మంది బృంద ప్రతినిధులను ఆలయ కమిటీ సత్కరించింది. ఎస్.రాధాకృష్ణ, భాను, శైలశ్రీ చేతుల మీదుగా పారాయణ బృందాన్ని సత్కరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కె.వి.రమణారెడ్డి, డి.వ్యాసశర్మ, సుబ్బారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

బోధనలో నూతన అధ్యాయానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. డిజిటల్ యుగంలో విద్యార్థులకు బోధనా పద్ధతుల్లో వినూత్న మార్పుల దిశగా ముందడుగు వేసింది. నవ శకానికి నాంది ప్రస్తావన చేయడం ద్వారా మిగిలిన ప్రభుత్వాలకు ఆదర్శంగా నిలిచింది. 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు అందించిన ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ఉన్నత పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేర్పాటు చేయడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



అగనంపూడి హైస్కూల్‌లో ఐఎఫ్‌పీ ద్వారా సైన్స్ విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు

- సర్కారు బడుల్లో డిజిటల్ తరగతులు
- తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్
- బిగ్ స్క్రీన్‌పై అర్థమయ్యేలా బోధన



బోధనలో నవశకం

అగనంపూడి: విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌కు దీటుగా వసతులు కల్పించారు. 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు అందించగా.. ఇటీవల ఉన్నత పాఠశాలలకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ (ఐఎఫ్‌పీ) అందించారు. వీటి ద్వారా విద్యార్థులకు దృశ్య, శ్రవణ పద్ధతుల్లో సరికొత్తగా పాఠాలు బోధిస్తున్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఒక్కో తరగతి గదికి ఒక్కో ప్యానల్‌ను అమర్చారు. ఒక్కో బోర్డు విలువ లక్షా యాభైవేల రూపాయల పైమాటే. ఐఎఫ్‌పీల ద్వారా విద్యా బోధనలో మెలకువలు, లైవ్ మోడళ్లతో విద్యా బోధనకు అవకాశం ఏర్పడింది. టీచింగ్ ఎయిడ్స్ వినియోగానికి చక్కగా ఉపయోగపడుతోంది.

ఓ పక్క స్మార్ట్ టీవీగా, బోర్డుగా, డిజిటల్ క్లాస్ రూమ్‌ల నిర్వహణకు వీలుగా వీడియోలు ప్రదర్శించడానికి అవకాశం ఐఎఫ్‌పీల్లో పొందుపర్చారు. మొబైల్ ఫోన్‌ను వినియోగించి కావల్సిన పాఠ్యాంశం సులభంగా నేర్చుకునేందుకు ఐఎఫ్‌పీ ఉపయోగపడుతోందని విద్యార్థులు చెబుతున్నారు.

ప్రతీ సెక్షన్‌కు ఐఎఫ్‌పీ

- అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 12 సెక్షన్లకు 12 ఐఎఫ్‌పీలు అమర్చారు. అలాగే 3 నుంచి ఐదు తరగతులకు రెండు స్మార్ట్ టీవీలు అందించారు. ఈ యూనిట్లు అమర్చడానికి సుమారు రూ.25లక్షలు ప్రభుత్వం వెచ్చించింది.
- లంకెలపాలెం హైస్కూల్‌లోని పది సెక్షన్లకు పది ఐఎఫ్‌పీలు అందించారు. వీటిని ఏర్పాటు చేయడానికి సుమారు రూ.20 లక్షల వరకు ప్రభుత్వం ఖర్చు చేసింది.



లంకెలపాలెం హైస్కూల్‌లో ఐఎఫ్‌పీ ద్వారా గణిత బోధన, మెలకువలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

అగనంపూడి జెడ్పీ హైస్కూల్

నిధులు : రూ.**25** లక్షలు

డిజిటల్ పరికరాలు

12 ఐఎఫ్‌పీలు

రెండు స్మార్ట్ టీవీలు

లంకెలపాలెం హైస్కూల్

నిధులు : **20** లక్షలు

10 ఐఎఫ్‌పీలు

ప్రయోగాత్మక విజ్ఞానం పొందే వీలు



గుండె ఇలా ఉంటుందని గతంలో బొమ్మల ద్వారా తెలుసుకునేవాళ్లం. ఇప్పుడు ఐఎఫ్‌పీల ద్వారా గుండెలో భాగాలు, గుండె పనిచేసే విధానం లైవ్‌లో చూసి అర్థం చేసుకుంటున్నాం. సైన్స్, గణితం, సాంఘికశాస్త్రం పాఠ్యాంశాలు సులభంగా అర్థమవుతున్నాయి.

-కె.భవ్యశ్రీ, పదో తరగతి, లంకెలపాలెం

స్మార్ట్ బోర్డులుగా..



గతంలో నల్లబల్ల, పచ్చని బల్లలు ఉండేవి. ఇప్పుడు ఐఎఫ్‌పీ వచ్చాక సుద్దముక్కలు, డస్టర్ల అవసరం కూడా ఉండటం లేదు. అక్షరాలు, బొమ్మలు కావల్సిన రంగుల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ప్రైవేట్ స్కూల్స్‌లో కూడా ఈ సదుపాయాలు లేవు. జగన్ మామయ్యకు కృతజ్ఞతలు.

– బి.నక్షత్ర, 9వ తరగతి, లంకెలపాలెం

ఆసక్తి పెరుగుతోంది



మాకు కావాల్సిన పాఠాన్ని ఐఎఫ్‌పీ ద్వారా నేర్చుకుంటున్నాం. ఖాళీ పీరియడ్‌లో టీచర్ లేకపోయినా మేం కావాల్సిన పాఠ్యాంశాలు సులువుగా వేసుకుని చూస్తున్నాం. మాకు కొత్తగా, ఆశ్చర్యకరంగా ఉంది. కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి పెరుగుతోంది. మాకు చాలా ఉపయోగకరంగా ఉంది.

– .మధులత, 8వ తరగతి, అగనంపూడి

పాఠశాలకు 12 ప్యానల్స్



అగనంపూడి హైస్కూల్‌కు 12 ఐఎఫ్‌పీలు, రెండు స్మార్ట్ టీవీలు అందించారు. ఐఎఫ్‌పీల ద్వారా మెరుగైన విద్యాబోధనకు అవకాశం కల్గింది. ఉపాధ్యాయులతో పని లేకుండా విద్యార్థులు స్వయంగా ఐఎఫ్‌పీలు వినియోగించుకోవచ్చు. బోధనలో కొత్త ధోరణికి అవకాశం కల్పించారు.

– కృష్ణారావు, హెచ్‌ఎం, అగనంపూడి హైస్కూల్

ఐఎఫ్‌పీలతో బోధన మెరుగు



ప్యానల్ బోర్డులతో బోధనా విధానం మెరుగుపడింది. ఒకసారి పాఠ్య పుస్తకం ద్వారా బోధన చేసిన తరువాత మళ్లీ ప్యానల్ బోర్డులు వినియోగిస్తే విద్యార్థులు చాలా సులభంగా అర్థం చేసుకుంటున్నారు. విద్యార్థులందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు వీటిని వినియోగిస్తున్నారు. ఓ పక్క బ్లాక్ బోర్డుగా వాడుతూనే మరోపక్క విద్యార్థులకు వీడియో, ఆడియో ద్వారా బోధన చేసుకొనే వీలు ఈ ప్యానల్ బోర్డులో ఉంది.

– రౌతు నాగేశ్వరరావు, హెచ్‌ఎం, లంకెలపాలెం

మర్యాదపూర్వక కలయిక



ఎమ్మెల్యే నాగిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చందు



మంత్రి అమర్‌నాథ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న చందు

అక్కిరెడ్డిపాలెం/పెదగంట్యాడ: వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్తగా నియమితులైన ఉరుకూటి రామచంద్రరావు (చందు) బుధవారం రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను మిందిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని ఉరుకూటి చందు ఆయన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డిని, తిప్పల దేవన్ రెడ్డిని చందు కలిశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు ఉరుకూటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి



భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి



తుంగ్లాం కోనేరులో దీపాలు వదులుతున్న భక్తులు

అక్కిరెడ్డిపాలెం: పోలి పాడ్యమిని ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం వేకువజామునే శివాలయాలకు చేరుకుని ఆలయ పరిసరాల్లో దీపారాధనలు చేశారు. పరిసరాల్లో ఉన్న చెరువులు, కోనేరులు, కుంటల్లో దీపాలు వెలిగించారు. 69వ వార్డు తుంగ్లాంలోని కోనేరులో వేలాది మంది భక్తులు, కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి దంపతులు దీపాలు వెలిగించి, పూజలు చేశారు.

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు పరిధి వడ్లపూడి ఆర్‌హెచ్ కాలనీ కణితి సంతమామిడితోటలోని శివాలయంలో పోలి పాడ్యమి పూజలు చేశారు. ఎమ్మెల్యే తిప్పల నా గిరెడ్డి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నసమారాధన ప్రారంభించారు. 87వ వా ర్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అమర్‌ను కలిసిన మాజీ క్రికెటర్ రాయుడు

అక్కిరెడ్డిపాలెం: మాజీ క్రికెటర్ అంబటి రాయుడు బుధవారం రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జీవీఎంసీ 68వ వార్డు మిందిలోని మంత్రి నివాసంలో రాయుడును మంత్రి శాలువా కప్పి జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. నగరంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన రాయుడు.. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్యతో కలిసి మంత్రిని కలిశారు.



మాజీ క్రికెటర్ అంబటి రాయుడును సన్మానిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

'విశాఖ ఉక్కు' పేరు కనిపించకుండా కుట్ర

కూర్మన్నపాలెం: ఆర్‌ఐఎన్ఎల్ బ్రాండ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో ఎక్కడా కనిపించకుండా, కేవలం కన్వర్షన్ ఏజెంట్‌గా మాత్రమే ప్లాంటును నడిపి, సంస్థకు లాభాలు లేకుండా చేయాలని కేంద్రప్రభుత్వం చూస్తోందని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు విమర్శించారు. కార్పొరేట్ క్రీడలకు విశాఖ ఉక్కు పరిశ్రమను వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1035వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరంలో సంస్థకు చెందిన సింటర్ ప్లాంట్ విభాగ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెయిల్ కంపెనీ టీఎంటీతో కోల్‌కత్తాలో సమావేశం నిర్వహించిందని, 90వేల టన్నులు ఉత్పత్తిని 45 రోజుల్లో ఇవ్వాలని అడుగుతున్నారన్నారు. దీనికి బదులు కన్వర్షన్ చార్జెస్ 18 వేల రూపాయలు ఇస్తారని, దీనినే బయట 52 వేల రూపాయలకు అమ్ముతారని, టీఎంటీ బార్‌పై సెయిల్ ఎంబోజింగ్ వేసి ఇవ్వాలని, ఆర్‌ఐఎన్ఎల్ నుండి ఒకరు నోడల్ ఆఫీసర్‌గా ఉంటారని తెలిపారు. ఇప్పటికే ఇతర రాష్ట్రాలోని దూరప్రాంతాల్లో ఉన్న ఆర్‌ఐఎన్ఎల్ ఆఫీసులు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారని, 58 ఏళ్లు వచ్చిన వారికి ఉద్వాసన పలకాలని, మెడికల్‌గా అన్‌ఫిట్ అయిన వారికి ఇచ్చే సౌకర్యాలను ఆపివేయాలని మినిస్టర్ రివ్యూలో చెప్పినట్లు తెలిపారు. ఈ పరిణామాలను గమనించి, ఉక్కు కార్మికులందరూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

పారదర్శకంగా సీఎం జగన్ పాలన



67వ వార్డులో సంక్షేమ పథకాలు తెలియజేసే డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి



74వ వార్డులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

అక్కిరెడ్డిపాలెం: అవినీతికి తావు లేని పారదర్శక పాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. పాలనను ప్రజలకు చేరువ చేశారన్నారు. 67వ వార్డులో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేశారు. సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు అందజేసిన సంక్షేమ పథకాల వివరాలను తెలియజేసే డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.ఎం.డి.గౌస్, కామినాయుడు, అన్నపూర్ణ, లక్ష్మి, సూర్య, సయ్యద్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

74వ వార్డులో..

పెదగంట్యాడ: జీవీఎంసీ 74వ వార్డు దల్లివానిపాలెం సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే ' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో కూడా గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మనందరి భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటు పడుతున్న జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. రూ.18 కోట్లతో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీవో శంకర నారాయణ, గొందేశి సత్యారావు, దల్లి పైడికొండ, కోన అప్పలనాయుడు, గొందేశి సత్తిరెడ్డి, బొడ్డు గోవింద్, త్రినాథ్, రామలక్ష్మి, మహాలక్ష్మి, ప్రశాంతి, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.



85వ వార్డు కొండయ్యవలసలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

85వ వార్డులో..

అగనంపూడి: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని 85వ వార్డు కొండయ్యవలసలో నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్, పార్టీ గాజువాక మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, జేసీఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు పాల్గొని, వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేశారు. వివిధ పథకాల లబ్ధిదారులు, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో రూపొందించిన డిజిటల్ బోర్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి జగన్ వల్లే సాధ్యమని ప్రజల్లో ప్రగాఢ విశ్వాసం ఉందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని వారు ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నక్కా రమణబాబు, పెదిరెడ్ల హరీష్, ఐఆర్‌సీహెచ్ అప్పారావు, విందుల రమణ, బలిరెడ్డి శ్రీను, పిళ్లా కొండలరావు, గెద్దాడ సత్యవతి, దాసరి సత్యవేణి పాల్గొన్నారు.

65వ వార్డులో కమిషనర్ పర్యటన

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం



కల్వర్టును పరిశీలిస్తున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

పెదగంట్యాడ: జీవీఎంసీ జోన్-6 పరిధిలో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. 65వ వార్డు పరిధి వికాస్‌నగర్ కల్వర్టు, కేఎల్ రావు నగర్‌లోని కల్వర్టు, రాజీవ్ ఇండోర్ స్టేడియంను బుధవారం ఆయన అధికారులతో కలి సి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు ల్లో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు, జోనల్ కమిషనర్ సింహాచలం, అధికారులు ప్రసాద్‌బాబు, అప్పారావు, ఏఎంవో హెచ్ డాక్టర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ సమస్యల పరిష్కారానికి వినతి

ఉక్కునగరం: విశాఖ స్టీల్‌ప్లాంట్ సమస్యలు, ఉక్కు అధికారుల సమస్యలు పరిష్కరించాలని ఉక్కు అధికారుల సంఘం (సీ), స్టీల్ ఎగ్జిక్యూటివ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సెఫీ) చైర్మన్‌లు ఎంపీ కె. రామ్మోహన్ నాయుడును కోరారు. నాయకులు బుధవారం న్యూఢిల్లీలో ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. తర్వాత నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌ను కలిసి సెయిల్‌లో విలీనం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. కార్యక్రమంలో సెఫీ చైర్మన్ నరేంద్ర బంచోర్, కార్యదర్శి మాలిక్, సీ అధ్యక్షుడు కాటం చంద్రరావు, ప్రధాన కార్యదర్శి కె.వి.డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'కళా ఉత్సవ్-2023'కు ఐదుగురు విద్యార్థుల ఎంపిక

పెదగంట్యాడ: ఈ నెల 14, 15 తేదీల్లో విజయవాడలో నిర్వహించనున్న కళా ఉత్సవ్-2023 రాష్ట్ర స్థాయి ఉత్సవాలకు నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 5గురు విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా విద్యా శిక్షణా సంస్థ భీమిలిలో ఈ నెల 11, 12 తేదీల్లో జిల్లా స్థాయి పోటీలకు ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీల్లో జానపద నృత్య విభాగంలో టి.నవ్యశ్రీ, శాస్త్రీయ వాయిద్య విభాగంలో బి.గోపీచంద్, చిత్రలేఖనంలో బి.శ్యామ్ అబ్రహం, శాస్త్రీయ సంగీతంలో ఎన్.వీరేంద్ర మోహన్, జానపద సంగీతంలో వై.పవన్‌కుమార్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాలో ఒకే పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు వివిధ విభాగాలకు ఎంపిక కావడంపై హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను తీర్చిదిద్దిన సుగుణ, శోభారాణి, రాంబాబులను అభినందించారు.



విజయవాడకు పయనమైన విద్యార్థులు

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

అగనంపూడి: విద్యుత్ వినియోగదారుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం కస్టమర్స్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ ఫోరమ్ (సీజీఆర్‌ఎఫ్) పని చేస్తుందని సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ బి.సత్యనారాయణ అన్నారు. అగనంపూడి సెక్షన్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడారు. సత్వరం న్యాయం జరగాలంటే 1912 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని, లేదా సీజీఆర్‌ఎఫ్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఫోరమ్‌కు ఇప్పటి వరకు 7713 ఫిర్యాదులు అందగా వాటిలో 7583 సమస్యలు పరిష్కారం అయ్యాయని,కేవలం 130 సమస్యలు మిగిలి ఉన్నాయన్నారు. ఏపీఈపీడీసీఎల్ (ఆర్‌ఈసీఎస్) డీఈ రామకృష్ణ, అగనంపూడి డీపీఈ డి.ఎస్.ఎస్.ప్రసాద్, సీజీఆర్‌ఎఫ్ సభ్యులు ఎస్.హరిబాబు, వై.శ్రీధర్‌కుమార్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. అగనంపూడి సెక్టార్-1లో ఇండోర్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, నెల్లి శ్రీనివాసరావు, కె.అప్పారావు సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ సత్యనారాయణను కోరారు.



సీజీఆర్‌ఎఫ్ చైర్మన్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఖైదీకి శిక్ష ఖరారు

అక్కిరెడ్డిపాలెం: గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో 2023 సెప్టెంబర్ 5న బీహార్ రాష్ట్రానికి చెందిన పంకజ్ కుమార్ యాదవ్ (25)ను సెంట్రల్ జైలు నుంచి కోర్టుకు హాజరు పర్చే క్రమంలో పోలీసుల కళ్లు కప్పి పారిపోవడంతో కేసు దర్యాప్తు అనంతరం ముద్దాయికి బుధవారం శిక్ష ఖరారు చేశారు. గాజువాక సీఐ ఎల్.భాస్కరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మల్కాపురం క్రైం కేసులో 3వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు నందు వాయిదా నిమిత్తం ముద్దాయిగా పంకజ్ కుమార్‌ను కోర్టుకు తీసుకువచ్చారు. కోర్టు వద్ద ముద్దాయి యూరినల్‌కని చెప్పి చేతికి బేడీలు తీసిన క్షణంలో పోలీసుల నుంచి తప్పించుకు పారిపోయాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. గాజువాక సీఐ ఎల్.భాస్కరరావు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గంట వ్యవధిలో ముద్దాయిని పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. సంఘటనపై గాజువాక ఎస్ఐ టి.రవికుమార్ కేసు దర్యాప్తు చేపట్టి కోర్టులో చార్జి షీట్ వేశారు. పారిపోయిన ఖైదీ పంకజ్ కుమార్ యాదవ్‌కు గాజువాక మూడో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి వి.పల్లవి బుధవారం కేసు విచారణ అనంతరం, ముద్దాయి నేరం రుజువైనందున 4 నెలల జైలు శిక్షను ఖరారు చేశారు.